డోర్నకల్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

డోర్నకల్, జూలై 18: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వాంకుడోత్ వీరన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రగతి బిల్లు రావాలని 6వ వార్డు కౌన్సిలర్ తేజావత్ సంధ్యారాణి, 13వ వార్డు కౌన్సిలర్ పోటు జనార్దన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ల పెండింగ్ బిల్లులను త్వరితగతిన ఇచ్చేందుకు సహకరిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం పట్టణ ప్రగతి బిల్లు విషయం తీసుకెళ్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా ముందస్తుగా పిచ్చి మొక్కలు తొలిగించి, నీటి గుంతలు, నీరు నిల్వ ఉన్నచోట వెంటనే పూడ్చివేయాలన్నారు. తాగునీరు, కరెంట్ సమస్యలు లేకుండా తక్షణమే పరిష్కరించాలని కోరారు. మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో శానిటేషన్, పారిశుధ్య కార్యక్రమాలు త్వరగా చేపట్టాలన్నారు. వీధిలైట్లు లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని, డెంగీ, మలేరియా వ్యాధులు రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం డోర్నకల్ గాంధీ సెంటర్‌లో రైతు రుణమాఫీ సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ట్రాక్టర్‌పై ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, కమిషనర్ నరేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు రాధిక, జనార్దన్, సురేందర్‌కుమార్‌జైన్, మౌనికా జైన్, శరత్‌బాబు, హేమచంద్రశేఖర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రాంభద్రం, అజిత్‌మియా, మల్లికాంబ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్
- జిల్లాలో రైతు రుణమాఫీ సంబురాలు
- సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం
- పాల్గొన్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు రాంచంద్రూనాయక్, యశస్వినీరెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు

కేసముద్రం: రైతు రుణమాఫీ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు

మహబూబాబాద్ రూరల్, జూలై 18: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా పాలన అందిస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గురువారం పట్టణ శివారు ఏటిగడ్డతండా వద్ద రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ పురస్కరించుకొని నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సహకార సంఘం, మండలం రైతులతో కలిసి నిర్వహించారు. రైతు రుణమాఫీపై సీఎం, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందేశం గురించి వివరించారు. అనంతరం రైతు వేదిక ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ.. రైతులకు మేలు చేయాలనే ప్రధాల లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తున్నదన్నారు. అదేవిధంగా జిల్లాలోని మండల కేంద్రాల్లో ర్యాలీలు తీశారు. రైతు వేదికల్లో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు రుణమాఫీపై సమావేశాలు నిర్వహించారు. ఇందులో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేసముద్రం, గూడూరులో పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, కొత్తగూడలో రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిళి, చిన్నగూడూరులో గునిగంటి కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు: రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీకి చర్యలు ప్రారంభించిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మాటేడులోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రుణమాఫీ సంబురాల్లో పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఎడ్లబండ్ల ర్యాలీలో రైతులతో కలిసి పాల్గొన్నారు. పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 14,644 మంది లబ్ధిదారులకు రూ.80,65,68,872 రుణమాఫీ జరుగుతుందన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఆర్డీవో నర్సింగరావు, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీ పకడ్బందీగా అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 18: రైతు రుణమాఫీని పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అధికారులు వ్యవసాయ సహకార బ్యాంకర్లలతో కలిసి రుణమాఫీపై తీసుకునే అంశాలపై చర్చించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రైతు రుణమాఫీపై ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 27,249 మంది రైతు కుటుంబాలకు వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు స్వల్పకాలిక రుణాలు డిసెంబర్ 12, 2018 లోపు, ఆ తర్వాత రెన్యూవల్ అయిన రుణాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. మొదటి విడుత రూ.లక్ష వరకు, రెండో విడుత రూ.1.5లక్షలు, మూడో విడుత రూ.2లక్షల వరకు దశలవారీగా మాఫీ అవుతుందన్నారు. రైతు రుణమాఫీపై ఏమైనా సమస్యలుంటే 7036081844 నంబర్‌లో సంప్రదించాలన్నారు. జిల్లాలోని బ్యాంకర్లు రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా రుణ మాఫీ చేయాలన్నారు. సమావేశంలో వ్యవసాయ అధికారులు అభిమన్యుడు, సత్యనారాయణ, మూర్తి, మండల అధికారులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిని నియమించాలని వినతి

గార్ల: గార్ల సీహెచ్‌సీలో పూర్తిస్థాయి వైద్యసిబ్బందిని నియమించాలని డిమాండ్ చూస్తూ మూడు రోజులుగా దవాఖాన ఎదుట ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా అధికారుల్లో స్పందన కనిపించకపోవడంతో అధిక సంఖ్యలో మహిళలు గురువారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. దవాఖానలో అన్ని రకాల సౌకర్యాలున్నా వైద్య సిబ్బంది లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, కందునూరి సుజాత, వంగూరి పద్మ, బాడిశ లక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ తగాదా కేసులో నలుగురికి ఏడాది జైలు

తొర్రూరు, జూలై 18: మండలంలోని వెల్లికట్ట శివారు చెల్లంకుంట తండాకు చెందిన నలుగురికి భూ తగాదా కేసులో ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధించినట్లు తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టుజడ్జి మట్ట సరిత తెలిపారు. 2017 లో చెల్లంకుంట తండాకు చెందిన మాలోత్ గంగమ్మ తన భర్త సోమన్నను వ్యవసాయ భూమి వద్ద గెట్టు విషయంలో మాలోత్ దేవుల, పులి, అనిల్, పార్వతి గాయపర్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పీపీ డీ గణేశ్ అనంద్ వాదించారు. కేసు వివరాలు పరిశీలించిన జడ్జి పై నలుగురికి ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టు కానిస్టేబుల్ జెల్ల సతీశ్‌ను తొర్రూరు డీఎస్పీ సురేశ్, సీఐ సంజీవ్, ఎస్సై జగదీశ్ అభినందించారు.

రోడ్డు ప్రమాదం కేసులో డ్రైవర్‌కు రెండేళ్లు..

దంతాలపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కు తొర్రూరు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. 2015లో కుమ్మరికుంట్ల శివారు పాలేరు వాగు వద్ద బైక్‌ను లారీ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేయగా, గురువారం విచారణ చేపట్టిన తొర్రూరు కోర్టు జడ్జి సరిత లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి

కేసముద్రం, జూలై 18: స్వాతంత్ర్య సమరయోధుడు మర్రిపల్లి రాజమల్లు స్తూపం నిర్మించిన ప్రాంతంలోని ఆర్‌అండ్‌బీకి చెందిన స్థలాన్ని అక్రమంగా చేయించుకున్న రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు ఆయన కుమారుడు మొగిలి గురువారం తెలిపారు. 2011లో తమ తండ్రి రాజమల్లు మృతి చెందగా, ఆర్‌అండ్‌బీ స్థలంలో స్తూపం నిర్మించగా, ఇటీవల ఓ వ్యక్తి ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. విచారణ చేసి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, జూలై 18: మండలంలో అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌కు గురువారం ఫిర్యాదు చేసినట్లు డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కో కన్వీనర్ గామగోని శ్రావణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌వీవీ హైస్కూల్ అనుమతిలో శ్రీచైతన్య టెక్నో పేరుతో నడిపిస్తూ అక్రమంగా అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న సంస్థపై చర్యలు తీసుకోవాలనారు.

ముత్తితండాలో వైద్య శిబిరం

గార్ల, జూలై 18: ముల్కనూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మత్తితండాలో వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ప్రజలు పరిశుభ్రత పాటించి, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. డాక్టర్ నవీన్‌కుమార్, సూపర్‌వైజర్ ఇస్మాయిల్ బేగ్, పద్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు

ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్థంతో పనిచేయాలి

- దేశంలో ప్రగతిశీల మార్పుల వెనుక కమ్యూనిస్టుల త్యాగాలున్నాయి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు

కురవి, జూలై 18: శతజయంతి ఉత్సవాలు జరుపుకొంటున్న ఏకైక పార్టీ సీపీఐ అని, నాయకత్వం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, నిస్వార్థంతో పనిచేసి ప్రతి గ్రామంలో పార్టీని విస్తరింపజేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఈశ్వరసాయి ఫంక్షన్ హాల్‌లో సీపీఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ జిల్లా నిర్మాణ సమావేశంలో కూనంనేని పాల్గొన్నారు. తొలుత పార్టీ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ.. వందేళ్లుగా దేశంలో వచ్చిన ప్రతి ప్రగతిశీల మార్పు వెనుక కమ్యూనిస్టుల పోరాటాలు, త్యాగాలున్నాయన్నారు. రాబోయే రోజుల్లో పొత్తుల కోసం వెంపర్లాడమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ క్రియాశీలకంగా పాల్గొనడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బీ విజయసారథి నివేదిక ప్రవేశపెట్టారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, బీ అజయ్‌సారథిరెడ్డి, కట్టెబోయి శ్రీనివాస్, మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, తురక రమేశ్, దూదికట్ల సారయ్య, పోగుల శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు నాగేశ్వర్ రావు, పెరుగు కుమార్, వరిపల్లి వెంకన్న, బుర్ర సమ్మయ్య, పాండురంగాచారి, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, భిక్షపతి, నవీన్, బాలకృష్ణ, రషీద్ పాల్గొన్నారు.

తులారాం ప్రాజెక్టు అభివృద్ధిపై దృష్టి

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారం, జూలై 18: తులారాం ప్రాజెక్ట్ అభివృద్ధిపై దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మండలంలోని వినోభనగర్ శివారులోని ప్రాజెక్ట్ తూముల గేట్లను తెరచి కాల్వలకు సాగునీరు విడుదల చేసి మాట్లాడారు. జిల్లాలోని రైతులకు సాగు, తాగునీరు అందించేందుకు తులారాం ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఇటీవల రైతుల విజ్ఞప్తి మేరకు కాల్వ పూడికతీత పనులు చేయించడంతో ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్‌నాయక్ ఉన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి..

దంతాలపల్లి, జూలై 18: చెయ్యి ఎత్తినా బస్సు ఆపలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేశాడు. హనుమకొండ డిపో ఎక్స్‌ప్రెస్ బస్సు వరంగల్ నుంచి ఖమ్మం పట్టణానికి 30 మంది ప్రయాణికులతో వెళ్తోంది. తొర్రూరు దాటిన తర్వాత ఫత్తేపురం వద్ద ఓ వ్యక్తి చెయ్యి ఎత్తగా డ్రైవర్ ఆపకుండా వెళ్లాడు. దీంతో అతడు కారుతో బస్సును వెంబడించి దంతాలపల్లిలో అడ్డగించి సదరు వ్యక్తి బస్సులో ఎక్కాడు. అనంతరం అదే కారులో ఉన్న మరో వ్యక్తి బస్సు డ్రైవర్ సాంబయ్యపై దాడి చేసి, మహిళా కండక్టర్ శ్రావణిని దుర్భాషలాడాడు. వెంటనే బస్సు డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు బస్సులో ఎక్కిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని డ్రైవర్‌పై చేయిచేసుకున్న వ్యక్తి కోసం విచారిస్తున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చిన్నగూడూరు, జూలై 18: ఉగ్గంపల్లికి చెందిన చిత్తారి సాయిలు అనారోగ్యంతో మృతి చెందగా, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గురువారం అతడి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెడ్యా వెంట బీఆర్ఎస్ నాయకుడు గంగరాజు, గ్రామస్తులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

నెల్లికుదురు, జూలై 18: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని తహసీల్దార్ రాజు నిర్వాహకులను ఆదేశించారు. గురువారం నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వంట గదిలో శుభ్రత, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎంఈవో గుగులోత్ రాము, పాఠశాల హెచ్ఎం ఎం రవి పాల్గొన్నారు.

ప్రార్థన సమయంలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రామారావు

'పది'లో నూరుశాతం ఫలితాలు సాధించాలి

డీఈవో రామారావు

కురవి, జూలై 18: పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం మండలంలోని రాజోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్థనలో పిల్లలకు నేటి వార్త సమాచారం, సూక్తులు తదితర అంశాలపై వివరించాలని హెచ్ఎం రవికుమార్‌ను ఆదేశించారు. అనంతరం సబ్జెక్టు టీచర్లతో విడివిడిగా చర్చించి బోధన అంశాల్లో సలహాలు సూచనలు చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి నైపుణ్య సామర్థ్యాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు అడిగి తెలుసుకొని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, దామోదర్, వెంకన్న, సురేశ్, రాజేశ్వరి, వసంత, కాశీనాథ్, భవానీ కిరణ్, సతీశ్ పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ శుద్ధియంత్రం బహూకరణ

నెల్లికుదురు, జూలై 18: నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలకు బహూకరించిన రూ.లక్ష విలువ చేసే వాటర్ శుద్ధియంత్రం ఫ్రీజర్‌ను గురువారం ఎంఈవో గుగులోత్ రాముతో కలిసి తహసీల్దార్ రాజు, ఎస్సై కే క్రాంతి కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఓనమాలు నేర్చుకున్న పాఠశాల, పుట్టి పెరిగిన ఊరు కన్న తల్లితో సమానమని, చదువుకున్న పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతున్న విద్యార్థుల ఔదార్యం అభినందనీయమన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పొన్నం మమత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన

మహబూబాబాద్ రూరల్, జూలై 18: గ్రూప్-2 పరీక్షను వెంటనే వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు. గ్రూప్-2,3 పోస్టుల సంఖ్యను పెంచాలని, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని దీమాతో ఓట్లు వేసి గెలిపించామని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసేలా పార్టీ విధానాలు ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. గుగులోత్ సూర్య, జ్యోతీబసు, సంజయ్, మహేశ్ పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

రూ.1.62లక్షల విలువైన బంగారం, బైక్ స్వాధీనం

మహబూబాబాద్ రూరల్, జూలై 18: అంతర్‌జిల్లా దొంగను గురువారం టౌన్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణంలోని మహర్షి విద్యాలయం వద్ద ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా భద్రాది కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన కోట్ల ముత్యాలరావు నంబరు ప్లేట్ లేని పల్సర్ బైక్‌పై వెళ్తూ పోలీసులను చూసి పారి పోతుండగా వెంబడించి పట్టుకున్నారు. విచారించగా బైక్‌కు సంబంధించి పత్రాలు లేవని, పట్టణంలోని నెహ్రూసెంటర్ వద్ద చోరీ చేసినట్లు అంగీకరించినట్లు పేర్కొన్నారు. కొన్ని నెలలుగా మహబూబాబాద్‌లో చోరీలకు పాల్పడిన బంగారం, వెండిని అమ్మేందుకు వెళ్తున్నట్లు తెలుపడంతో అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి రూ. 1.62లక్షల విలు వ చేసే బంగారం, వెండి, సెల్ ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకున్న ఎస్సై, సిబ్బందిని ఎస్పీ సుదీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME

★ఒంటేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

రోడ్డుపై గుంతలను పరిశీలిస్తున్న సీఐ సంజీవ, ఎస్సైలు

జాతీయ రహదారిపై 40 ప్రమాద ప్రదేశాల గుర్తింపు

'నమస్తే' కథనానికి స్పందన

నర్సింహులపేట, జూలై 18: జాతీయ రహదారిపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడి ప్రాణాలు పోతున్న నేపథ్యంలో 'నమస్తే తెలంగాణ'లో గురువారం 'ప్రాణాలు తీస్తున్న ఎన్‌హెచ్ 563' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎస్సీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు తొర్రూరు సీఐ సంజీవ, ఎస్సైజ గదీశ్, రాజు సైట్ మేనేజర్ కిరణ్‌తో కలిసి తొర్రూరు-మరిపెడ జాతీయ రహదారి వరకు పరిశీలించారు. గుంతలు, రోడ్డుపై ఏర్పడిన తారు ఎత్తు పల్లాలు 40కిపైగా ప్రమాద ప్రదేశాలను గుర్తించినట్లు తెలిపారు. రహదారిపై ఏర్పడిన గుంతలను ప్యాచ్‌వర్క్ మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సైట్ మేనేజర్ కిరణ్‌తో మాట్లాడినట్లు ఎస్సై జగదీశ్, రాజు చెప్పారు.

తొర్రూరు హైవేపై గుంతల పరిశీలన

తొర్రూరు: నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా గుంతలను పూడ్చాలని సీఐ సంజీవ్, ఎస్సై జగదీశ్ నేషనల్ హైవే ఇంజినీర్ కిరణ్‌కు సూచించారు. నాంచారిమడూర్- మాటేడు వరకు నేషనల్ హైవేపై ఉన్న గుంతలను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా మరమ్మతులు చేయాలని హైవే అధికారులను కోరారు.

బేతోలు ఆలయంలో చోరీ

మహబూబాబాద్ రూరల్, జూలై 18: మండల శివారు బేతోలు ఆలయంలో గురువారం చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బేతోలు గ్రామంలోని హనుమాన్ ఆలయం, వెనుకాల ఉన్న నాగన్న ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. హుండీ పగులగొట్టి అందులోని రూ.9 వేలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. గ్రామస్తులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ధనమైసమ్మకు బోనాలు

కురవి, జూలై 18: మండలంలోని నల్లెల్ల శివారు టేకులతండాలోని భ్రమరాంబికా దేవి సమేత మల్లికార్జునస్వామి ఆలయం పక్కన ఉన్న ధనమైసమ్మ తల్లికి తండావాసులు గురువారం బోనాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పశువులు ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఆషాడమాసంలో బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు.

పరిశుభ్రత పాటించాలి

బయ్యారం, జూలై 18: పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో పరిశుభ్రత పాటించకుంటే ఎలా? అని వైద్యాధికారి సాగర్ నిర్వాహకులను ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి అపరిశుభ్రత ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేసి, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం బయ్యారంలోని ఆర్ఎంపీ క్లినిక్, ల్యాబ్‌లను సందర్శించారు. పరిమితికి మించి వైద్యం, వైద్య పరీక్షలు చేయొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట రామనర్సయ్య ఉన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

డోర్నకల్, జూలై 18: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని చిల్కోడు జడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం వీరభద్రరావు అన్నారు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు క